## క్లుప్తంగా

### దివ్యాంగులకు చిరుధాన్యాల పంపిణీ



**గూడూరు:** చిరుధాన్యాల పౌష్టికాహారం ప్రతీ ఒక్కరికీ ఆరోగ్యకరమని, ముఖ్యంగా దివ్యాంగులకు చిరుధాన్యాలు అందించాలని లోడి సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని 35 మంది దివ్యాంగులకు చిరుధాన్యాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కుసుమ సురేష్, కర్ర పిచ్చిరెడ్డి, కోల యశోద పాల్గొన్నారు.

### చదువుకుని అభివృద్ధి సాధించండి



**గూడూరు:** మారుమూల దట్టమైన అటవీ ప్రాంతాల్లో మండల, పట్టణ కేంద్రాలకు దూరంగా ఉన్న యువత చదువుకోవాలని, గ్రామస్తులు అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలని ఎస్సై రాణాప్రతాప్, దిలీప్ అన్నారు. మండలంలోని మట్టెవాడ శివారు దొరవారితిమ్మాపురం, నేలవంచ గ్రామాలలో బుధవారం మావోయిస్టుల కదలికలు, 100 డయల్స్, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి ఇబ్బందులు కల్గినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మావోయిస్టులు గ్రామాల్లో తిరిగితే సమాచారం ఇవ్వాలన్నారు.

### ఆలయ ఆభరణాల పరిశీలన



**కురవి:** మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో బంగారు, వెండి ఆభరణాలు, వస్తువుల పరిశీలన కార్యక్రమం బుధవారం జరిగింది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ జ్యూవెలరీ వెరిఫికేషన్ అధికారి అంజనీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. వెండిబాండ్, గోల్డ్‌బాండ్ క్రిందకు చేసుకునేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఆలయ ఈఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

### విద్యార్థులు ప్రతిభను చాటాలి



**మరిపెడ రూరల్:** విద్యార్థులు ప్రతిభను చాటుకొని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్దనాచారి అన్నారు. మరిపెడ మండలం గిరిపురం క్రాస్‌రోడ్డులోని కాస్తుర్బాగాంధీ బాలికల పాఠశాల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల టెస్ట్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులు రమ, నిహారిక మొదటి, ద్వితీయ బహుమతులను ఎస్ఎఫ్ఐ నాయకుడు వీరబాబుతో కలిసి జనార్ధనాచారి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ మాధవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**గార్ల:** ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో బాణాసంచా కాల్చడం వల్ల జరిగిన ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని న్యూడెమోక్రసీ పార్టీ మండల కార్యదర్శి జి.సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడారు. అదే విధంగా 2 కాళ్లు చేతులు కోల్పోయిన బాధితులకు రూ.50లక్షలు, తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.25 లక్షలు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సీహెచ్ గణేష్, మనోహర్, మంగీలాల్, మాన్యా, తదితరులు పాల్గొన్నారు.

### అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం

**గూడూరు:** మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ప్రధాన బస్టాండ్ సెంటర్‌లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ నూతన విగ్రహ ఏర్పాటుకు ఎన్‌హెచ్ ఏఈ మదన్‌మోహన్ ఎట్టకేలకు బుధవారం శ్రీకారం చుట్టారు. మొత్తానికి గూడూరుకు చేరుకున్న ఎన్‌హెచ్ ఏఈ అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సింగుడాల వీరస్వామి, సర్పంచ్ నూనావత్ రమేష్, తహసీల్దార్ అశోక్‌కుమార్, యువజన సంఘం నాయకులను పిలిపించి, తామే నూతన అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని, స్థలం పరిశీలించి పనులు ప్రారంభించారు.

# జీపీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**గార్ల:** పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం నేటితో పూర్తయినందున, కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సంఘం మండల అధ్యక్షుడు అజ్మీర కిషన్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రొబిషన్ కాలం బుధవారంతో పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ రవీందర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి రమేష్, భూక్యా వెంకటేష్, అభిలాష్, సరస్వతి, రాజేందర్, వెంకటేశ్వర్లు, కిరణ్, క్రాంతి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

**దంతాలపల్లి:** మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు నూకల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ ఒలాద్రి ఉమామల్లారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేయాలన్నారు. లేని పక్షంలో ఈనెల 28 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జూనియర్ కార్యదర్శులు



గార్ల: ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు

రమేష్, మధు, విజయకుమార్, కృష్ణ, శ్రీకాంత్, మధు, రామస్వామి, శృజన, అక్షర పాల్గొన్నారు.

**అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు**

**కేసముద్రం:** విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ వోలం చంద్రమోహన్ అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ పిరియడ్ 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో బుధవారం కేక్ కట్ చేశారు. త్వరలోనే రెగ్యులర్ స్కేల్ రావాలని కోరుకుంటున్నామని ఎంపీపీ అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఫరీద్,



దంతాలపల్లి: వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు



కేసముద్రం: మాట్లాడుతున్న ఎంపీపీ చంద్రమోహన్

ఎంపీడీఓ రవీందర్‌రావు, కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దికొండ వెంకన్న, ఎంపీఓ ప్రసాదరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ‘పొంగులేటి’ని విమర్శించే అర్హత లేదు

**గార్ల:** ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని విమర్శించే అర్హత ఎమ్మెల్యే హరిప్రియ భర్త హరిసింగ్‌నాయక్ కు లేదని పొంగులేటి వర్గం జిల్లా నాయకుడు గుండా వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం గార్లలోని పొంగులేటి కోరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీకాలం ముగిసి 6నెలలు దాటినా హరిసింగ్‌నాయక్ ఇంకా ఆ పదవిలో కొనసాగుతున్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే హరిప్రియ దమ్ముంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి పోటీ చేసి గెలవాలని ఆయన సవాల్ విసిరారు. పొంగులేటి ఎక్కడ పోటీ చేస్తే ఆయన మీద పోటీ చేసి గెలుస్తానన్న హరిసింగ్‌నాయక్, దమ్ముంటే పొంగులేటిపై పోటీ చేసి గెలవాలని ఆయన ఛాలెంజ్ చేశారు. సమావేశంలో మార్కెట్ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.



గార్ల: మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

**నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడాలి**

**బయ్యారం:** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్యపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న ఇల్లందు ఎమ్మెల్యే భర్త హరిసింగ్ తన నోటిని అదుపులో పెట్టుకోవాలని మిర్యాలపెంట ఎంపీటీసీ సనప సోమేష్ అన్నారు. సమావేశంలో పొంగులేటి, కోరం వర్గీయులు బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రామారావు, సుమన్, భద్రయ్య, గోపాల్ పాల్గొన్నారు.

# రూ.50కోట్లతో మరింత అభివృద్ధి

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

**మహబూబాబాద్:** సీఎం కేసీఆర్ విడుదల చేసిన రూ.50కోట్లతో మానుకోట మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని 13,14 వార్డుల్లో బుధవారం ఎమ్మెల్యే, అధికారులు పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మానుకోట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైఎస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కమిషనర్ ప్రసన్నరాణి, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్, నాయకులు జనార్దన్, శంకర్, రవి, రాజు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

# తాగునీటి సమస్య పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న కాలనీవాసులు

**మహబూబాబాద్:** మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులోగల ధర్మన్న కాలనీకి మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా అజయ్ సారథిరెడ్డి మాట్లాడారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ నీరు అన్నికాలనీలలో సరఫరా చేయకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కమిషనర్ టి.ప్రసన్నరాణికి వినతి ఇవ్వగా వారంలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరిమించారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, శ్రావణ్, వెలుగు శ్రావణ్, శంకర్, శ్రీనివాస్, అలీమా, సురేష్ పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన ఉత్సవాలు నిర్వహించాలి

**మహబూబాబాద్ రూరల్:** మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను గ్రామగ్రామాన నిర్వహించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని వీఎస్ లక్ష్మీపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజన కులాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు అగ్రకులాల్లో పేదలు రాజ్యాంగ పరిరక్షణ కోసం దశలవారీగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ యువకులు సిద్ధార్థ, నరేష్, సాయి, మురళి, యుగంధర్, సురేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

### పోస్టర్ల ఆవిష్కరణ

**బయ్యారం:** ఈనెల 16నుంచి తిరుపతిలో నిర్వహించనున్న ఇప్టూ జాతీయ మహాసభల పోస్టర్లను బుధవారం మండలంలోని బాలాజీపేటలో సంఘం నాయకులు ఆవిష్కరించారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాసమల్ల ఉప్పలయ్య, వెంకన్న, అశోక్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేకు స్థానికులు సహకరించాలి



సర్పంచ్‌తో మాట్లాడుతున్న తహసీల్దార్

**డోర్నకల్:** మండలంలోని బొడ్రాయితండా గ్రామంలో హైవే రోడ్డు నిర్మాణం కోసం బుధవారం సర్వే నిర్వహించారు. నాగ్‌పూర్ నుంచి గుంటూరు వరకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ కారిడార్ హైవే పనుల కోసం డీఆర్ఆర్ కన్సల్టన్సీ అసిస్టెంట్ మేనేజర్ మణిందర్ సర్వే నిర్వహించారు. హైవే రోడ్డు నిర్మాణం కోసం బొడ్రాయితండా గ్రామంలో 29 మంది, జోగ్యాతండా గ్రామంలో ఏడుగురు ఇళ్లతో పాటు భూములను కోల్పోతున్నారు. సర్వేపై ముందస్తు సమాచారం అందలేదని సర్పంచ్ తేజావత్ గమ్మిరాజు అసహనం వ్యక్తం చేశారు. దీనిపై తహసీల్దార్ స్వాతిబిందు మాట్లాడుతూ.. సర్వే జరపడంలో జాప్యం జరుగుతున్నందున స్థానికులు సర్వేకు సహకరించాలని కోరారు.

# వాహనాల వేలం ఆదాయం రూ.8.79లక్షలు

**గూడూరు:** మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వాహనాల వేలంలో ప్రభుత్వానికి రూ.8.79లక్షల ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ సీఐ ఎస్.భిక్షపతి తెలిపారు. బుధవారం ఎక్సైజ్ కార్యాలయంలో మాట్లాడుతూ.. పలు కేసుల్లో పట్టుబడ్డ 26 వాహనాలను ఉన్నతాధికారుల సమక్షంలో వేలం వేయగా రూ.7,59,000 వచ్చాయని, దీనికి గాను జీఎస్టీ రూపంలో రూ.1,20,258 వచ్చిందన్నారు. ఈవేలంలో హన్మకొండ, నర్సంపేట, గూడూరుకు చెందిన 80మంది వేలంలో పాల్గొన్నారని తెలిపారు.



వాహనాల వేలం నిర్వహిస్తున్న అధికారులు

కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ బి. కిరణ్, ఎస్సై జయశ్రీగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

**చిన్నగూడూరు:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 17న మండల కేంద్రంలో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంకు ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వల్లూరి వెంకట్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, చెన్నారెడ్డి, చెన్నయ్య, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మంగపతిరావు, మండల అధ్యక్షుడు రాంసింగ్, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, వైస్ ఎంపీపీ వీరన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ మోసిన్ బేగ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

# లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

**మహబూబాబాద్:** టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల కుంభకోణంలో దోషులను కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షురాలు సుజాత మంగిలాల్, మానుకోట నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోత్ రాములునాయక్ డిమాండ్ చేశారు. వైఎస్సార్ టీపీ మానుకోట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పేపర్ల లీకేజీలతో ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల కోసం పోరాడే ఏకైక నాయకురాలు వైఎస్ షర్మిల అన్నారు. కార్యక్రమంలో నాయకులు యాకుబ్, అనూనాయక్, రమేష్, తిరుపతిరెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

# బొడ్రాయి పునఃప్రతిష్ఠ సన్నాహక సమావేశం

**కురవి:** మండల కేంద్రంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి అయ్యే ఖర్చంతా భరిస్తానని సర్పంచ్ నూతక్కి పద్మ భర్త వార్డు సభ్యుడు నూతక్కి నర్సింహరావు ప్రకటించారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు పలు సూచనలు చేశారు. దీనికి స్పందించిన వార్డు సభ్యుడు నూతక్కి నర్సింహరావు మాట్లాడుతూ.. ఖర్చంతా నాదేనని, గ్రామస్తులందరు సహకారం చేయాలని కోరారు. ఎవరైనా స్వచ్ఛందంగా ఆర్థికసాయం అందచేస్తే స్వీకరిస్తామని తెలిపారు. దీంతో గ్రామస్తులు చప్పట్లతో మద్దతు పలికారు. మే31 లేదా జూన్ 6వ తేదీన బొడ్రాయి ప్రతిష్ఠ కోసం కార్యనిర్వాహణ కమిటీని ఎన్నుకోనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్నం భాస్కర్, ఉప సర్పంచ్ సంగెం భరత్, మాజీ ఆలయ చైర్మన్‌లు శ్రీనివాస్, రాజునాయక్, మాజీ సర్పంచ్ తుకారంనాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నూతక్కి నర్సింహరావు

# ఊరూరా ‘బలగం’ ప్రదర్శన

**గూడూరు:** మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయ ఆవరణలో బుధవారం రాత్రి ఎంపీటీసీ నూకల రాధిక సురేందర్‌యాదవ్ సొంత ఖర్చులతో గ్రామస్తులకు బలగం సినిమా ప్రదర్శన చూపించారు. ఈ ప్రదర్శనకు మానుకోట ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి, మాజీ ఎంపీటీసీ ఐలబోయిన సమ్మక్క, పట్టణ వాసులతో పాటు సమీప తండావాసులు వీక్షించారు.

**దోర్నకల్:** మండలంలోని పెరుమాళ్ల సంకీస గ్రామంలో ఇటీవల విడుదలై విజయం సాధించిన బలగం సినిమాను ప్రదర్శించారు. సర్పంచ్ బొబ్బా లక్ష్మి సహకారంతో గ్రామపంచాయితీ కార్యాలయం ఎదుట ప్రదర్శించారు.

**మరిపెడ రూరల్:** మండలంలో బీచ్‌రాజ్‌పల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. ఊరూరా బలగం సినిమా ప్రదర్శిస్తు కుటుంబాల మధ్య ఏర్పడ్డ చిన్న చిన్న అగాదాలు తొలగిపోయి ఆప్యాయతలు, అనుబంధాలు పెంపొందించడానికి ప్రజా ప్రతినిధులు చేస్తున్న తీరును ప్రజలంతా ప్రశంసిస్తున్నారు.



గూడూరు: సినిమా చూస్తున్న ఎమ్మెల్యే సతీమణి, గ్రామస్తులు

## సంక్షిప్త సమాచారం

**పేదలకు ఉచితంగా సరుకులు ఇవ్వాలి**

**మహబూబాబాద్ రూరల్:** పేదలకు రేషన్ షాపుల్లో ఉచితంగా సరుకులు ఇవ్వాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య డిమాండ్ చేశారు. మండలంలోని కంబాలపల్లి, సంద్రలగూడెం, రంగసాయిపేట గ్రామాలలో రేషన్‌షాప్ వద్ద 12రకాల వస్తువులు పేదలందరికీ ఉచితంగా ఇవ్వాలని బుధవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో పద్మ, లక్ష్మి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**పోగొట్టుకున్న పర్సు అప్పగింత**

**పెద్దవంగర:** మండలంలోని ఉప్పరగూడెంలో పోగొట్టుకున్న పర్సును అప్పగించి గ్రామ వాసి మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన తంగళ్లపల్లి రమేష్‌చారి వ్యక్తిగత పని నిమిత్తం మండలంలోని ఉప్పరగూడెంకు వచ్చి పర్సు పోగొట్టుకున్నాడు. అశోక్‌కు గ్రామంలోని చెరువు గట్టుపై పర్సు దొరికింది. దానిలోని గుర్తింపు కార్డును చూసి సదరు వ్యక్తికి సమాచారం అందించాడు. బుధవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ దుంపల జమున సమక్షంలో రమేష్‌చారికి పర్సు, రూ.4,700 నగదు, గుర్తింపు కార్డులను అందించాడు.

**నేడు ఆత్మీయ సమ్మేళనం**

**దంతాలపల్లి:** మండలకేంద్రంలోని నేడు ఎమ్మెల్యే రెడ్యానాయక్ తలపెట్టిన ఆత్మీయసమ్మేళనం విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్ బుధవారం కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనువాస్‌రెడ్డి, సోమేష్ పాల్గొన్నారు

**జయప్రదం చేయండి**

**బయ్యారం:** పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఈనెల 16న జిల్లా కేంద్రంలో నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని టీఎస్ సీపీఎస్‌యూ నాయకులు కౌసల్య బుధవారం పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు రవీందర్‌నాయక్, శ్రీకాంత్, శ్రీను, దస్తగిరి, శ్రీను, సుధాకర్ పాల్గొన్నారు.

**అంధత్వ నివారణకు ‘కంటి వెలుగు’**

**మరిపెడ రూరల్:** అంధత్వ నివారణకే కేసీఆర్ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తుందని నీలికుర్తి సర్పంచ్ గుడిపూడి శ్రీనివాసరావు అన్నారు. మరిపెడ మండలం నీలికుర్తి రైతు వేదికలో మరిపెడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించాడు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామ్మూర్తి, వైద్యులు వాణి, మాధవ్, షభానా, ఏఎన్ఎంలు కీర్తి, తులసి, అంగన్‌వాడీ టీచర్లు అరుణ, కనకమ్మ, శరీష, ఉమ, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగన్న, పాల్గొన్నారు.

**కార్మికులు ఐక్యంగా పోరాడాలి**



**కేసముద్రం:** కార్మికులంతా తమ హక్కులను సాధించుకోవడానికి ఐక్యంగా పోరాడాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే మేడే ను కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్, మిట్టగడుపుల వెంకన్న, రాజు, అనిల్, బాబు, బిచ్చ, యాకయ్య పాల్గొన్నారు.

## క్రైం కార్నర్..

### యువకుడి ఆత్మహత్య



మంగీలాల్ (ఫైల్)

**గార్ల:** కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వ్యాధి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం పెద్దకిష్టాపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్ల మండలం పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన హలావత్ మంగీలాల్ (25) బతుకుతెరువు కోసం 5ఏళ్ల క్రితం హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో అనారోగ్యానికి గురయ్యాడు. ఈ మధ్యకాలంలో స్వగ్రామానికి వచ్చాడు. మంగీలాల్ ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలిచి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

### చికిత్స పొందుతున్న వృద్ధురాలి మృతి

**గార్ల:** మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వి.కాశమ్మ(75) బుధవారం భోజనం చేస్తుండగా బీపీ పెరగడంతో ఇంట్లోనే కిందపడి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. కుటుంబ సభ్యులు వృద్ధురాలిని హుటాహుటిన 108 సహాయంతో గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రికి తరలించి చికిత్స జరిపిస్తుండగా మృతిచెందినట్లు సీహెచ్‌సీ డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ తెలిపారు.

### రిమాండ్‌కు తరలింపు



**దంతాలపల్లి:** మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన పోలోజు సునీత భర్త కుమారస్వామిపై సోమవారం కత్తితో దాడి చేసిన ఏరుకొండ నరేష్ బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

### పరామర్శ..

**కేసముద్రం:** మండలంలోని పీక్లాతండాజీపీ శివారు బోడగుట్టతండాకు చెందిన గుగులోతు కృష్ణ అనే ఇంటర్ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈమేరకు బుధవారం మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మురళీనాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించాడు.

జిల్లా సంక్షేమాధికారి వారి కార్యాలయము,
మహబూబాబాద్,
మహబూబాబాద్ జిల్లా

**టెండరు ప్రకటన**

1. రివాల్వింగ్ చైర్ - 05
2. పెద్ద బల్ల (ఫీట్ పొ. 10, వె. 2.5) - 01
3. కంప్యూటర్ టేబుల్ - 01
4. కంప్యూటర్ చైర్ - 01
5. కంప్యూటర్ - 01
6. ప్రింటర్ - 01
7. కంప్యూటర్ కెమెరా - 01
8. పెన్ డ్రైవ్ - 06

సం/- జిల్లా సంక్షేమాధికారి
మహబూబాబాద్ జిల్లా

# ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం



**తొర్రూరు:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని సీఐ వై.సత్యనారాయణ అన్నారు. మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై గండ్రాతి సతీష్‌తో కలిసి సీఐ ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు సిరికొండ విక్రమ్‌కుమార్, దాతలు దేవరకొండ శ్రీనివాస్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

**కేసముద్రం:** కేసముద్రంవిలేజ్‌లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ ఎన్నమాల ప్రభాకర్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సట్ల వెంకన్న, రాహుల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.